కమాడిటీ ఆప్షన్స్

ప్రైమర్

MCX
METAL & ENERGY
Trade with Trust

MCX INVESTOR (CLIENT) PROTECTION FUND

మీకు తెలుసా?

ఆప్షన్లు....

- అనేవి ఒక విధమైన ధర బీమా, అందువల్ల హెడ్జర్ల కొరకు ఇవి ఉత్తమంగా సరిపోతాయి.
- ఒక్కసారి ఫీజు/ప్రీమియం చెల్లించడం ద్వారా వీటిని కొనుగోలు చేయవచ్చు.
- కొనుగోలుదారులకు ఎలాంటి డైలీమార్జిన్ కాల్స్ ఉండవు.
- కొనుగోలుదారుడి యొక్క గరిష్ట రిస్క్ చెల్లించిన ప్రీమియంకు పరిమితం అవుతుంది.
- కొనుగోలుదారుడు అండర్లైనింగ్లో ఏదైనా అనుకూలమైన ధర మూమెంట్ యొక్క లాభదాయక్ తీసుకోవచ్చు.

This booklet is not intended as professional counsel or investment advice, and is not to be used as such. While the exchange has made every effort to assure the accuracy, correctness and reliability of the information contained herein, any affirmation of fact in the booklet shall not create an express or implied warranty that it is correct. This booklet is made available on the condition that errors or omissions shall not be made the basis for any claims, demands or cause of action. MCX shall also not be liable for any damage or loss of any kind, howsoever caused as a result (direct or indirect) of the use of the information or data in this booklet .

Read the Risk Disclosure Document (RDD) carefully before transacting in commodity futures and options.

ఆప్షన్‌లు అర్థం చేసుకోవడం

ఆప్షన్‌ల కాంట్రాక్ట్‌లు అంటే ఏమిటి?

ఆప్షన్‌లు డెరివేటివ్‌ ఇనుస్ట్రుమెంట్‌లు, ఇది అండర్‌లైనింగ్‌ అసెట్‌/ఇనుస్ట్రుమెంట్‌ని నిర్ధిష్ట తేదీకి ముందు నిర్ధిష్ట ధర వద్ద అమ్మడం లేదా కొనడానికి కొనుగోలుదారుడికి హక్కును ఇస్తుంది, అయితే బాధ్యత కాదు.

ఆప్షన్‌ల కొరకు అండర్‌లైయింగ్‌ ఏమిటి?

ఒక ఆప్షన్ కాంట్రాక్ట్‌కు అండర్‌లైయింగ్ ఈక్విటీ, కమాడిటీ, ఫారిన్ ఎక్స్చేంజ్, ఫ్యూచర్‌ల కాంట్రాక్ట్‌లు, వడ్డీరేట్లు, రియల్ ఎస్టేట్ లేదా ఏదైనా ఇతర అసెట్/ఇనుస్ట్రుమెంట్. ఉదాహరణకు, గోల్డ్ ఆప్షన్ కాంట్రాక్ట్ కొరకు గోల్ట్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ఒక అండర్‌లైయింగ్ ఉంటుంది.

ఆప్షన్‌ల యొక్క ముఖ్యమైన లక్షణాలు ఏమిటి?

- ఆప్షన్‌లు అండర్‌లైయింగ్ కొనుగోలు చేయడం లేదా అమ్మడం కొరకు కొనుగోలుదారుడికి హక్కును ఇస్తుంది, అయితే ఎలాంటి బాధ్యత ఉండదు.
- ఇది ఒక అండర్‌లైయింగ్ కొరకు ఒక ఫ్యూచర్ కొనుగోలు లేదా అమ్మకం ధరను లాక్ ఇన్' చేయడానికి అనుమతిస్తుంది.
- ఆప్షన్‌లను ఎక్స్చేంజ్‌లో ట్రేడ్ చేయవచ్చు లేదా ఓవర్ ద కౌంటర్‌లో ట్రేడ్ చేయవచ్చు (OTC)



ఆప్షన్‌లు అర్థం చేసుకోవడం

మాథ్యూ అబ్దులా నుంచి ఒక నెల తరువాత ఒక కమాడిటీని కొనుగోలు చేయాలని భావిస్తున్నాడు అయితే, అతడు నేటి ధరకు దానికి లాక్ చేయాలని కోరుకుంటున్నాడు. సంప్రదింపుల తరువాత, మాథ్యూ అబ్దూలాతో ఒక ఆప్షన్' అగ్రిమెంట్‌ని కుదుర్చుకున్నాడు, తద్వారా అతడికి ఒక నెల తరువాత రూ. 10లక్షల కొరకు కమాడిటీ కొనుగోలు చేయడం కొరకు హక్కును ఇస్తుంది. ఈ ఆప్షన్ అమలు చేయడం కొరకు, మాథ్యూ, అబ్దుల్‌కు రూ. 10,000 నామమాత్రపు మొత్తాన్ని చెల్లిస్తాడు. ఒక నెల తరువాత, ఈ రెండు పరిస్థితుల్లో ఏదైనా ఒకటి ఏర్పడవచ్చు:

1. కమాడిటీ యొక్క ధర పెరగవచ్చు.

రూలింగ్ ధరలు ఎక్కువ కనుక, మాథ్యూ, కమాడిటీ యొక్క అతని కొనుగోలు ఆప్షన్'ని అంగీకరించిన ధర రూ. 10లక్షల వద్ద అబ్దులాతో అమలు చేసేందుకు ఇష్టపడ్డాడు.

2. కమాడిటీ యొక్క ధర తగ్గింది.

దరలు తగ్గడం వల్ల అగ్రిమెంట్‌కు వెలుపల కమాడిటీని కొనుగోలు చేయడం వల్ల మాథ్యూకు లాభదాయకంగా ఉంటుంది, అందువల్ల అతడుఆప్షన్' అగ్రిమెంట్‌ని అమలు చేయకుండా విడిచిపెడతాడు మరియు బయట నుంచి కమాడిటీని కొనుగోలు చేస్తాడు. ఈ సందర్భంలో మాథ్యూకు కలిగే గరిష్ట నష్టం రూ. 10,000, ఆప్షన్' అగ్రిమెంట్ కుదుర్చుకోవడం వల్ల ఈ మొత్తం అబ్దుల్‌కు చెల్లించబడుతుంది.

గమనిక: మాథ్యూకు అబ్దుల్ నుంచి కొనుగోలు చేసే హక్కు ఉంటుంది అయితే బాధ్యత ఉండదు. అబ్దుల్, మరోవైపుకు మాథ్యూ తన ఆప్షన్‌ను అమలు చేసినట్లయితే అతడికి చెల్లించాల్సిన బాధ్యతను కలిగి ఉంటాడు.

ఆప్షన్‌లు అర్థం చేసుకోవడం

ఒక మొత్తం (ఆప్షన్ ప్రీమియం) కారకు ఒక నెల ముగిసే వరకు (గడువు తేదీ) వరకు రూ. 10 లక్షలు (స్ట్రైక్ ధర) కారకు కమాడిటీ కానుగోలు చేసేందుకు నేను మీకు ఆప్షన్ (కాల్ ఆప్షన్) ఇవ్వగలను.



అబ్దులా



మాథ్యూ



నాకు ఈ ఆప్షన్ ఇచ్చినట్లయితే నేను మీకు రూ. 10,000 (ఆప్షన్ ప్రీమియం) ఇస్తాను.



బై/లాంగ్ అనేది కమాడిటీ ఆప్షన్ కాంట్రాక్ట్ కొనుగోలు చేయడమే. ఆప్షన్ ని కొనే వ్యక్తి ఆప్షన్ కొనుగోలుదారుడు / హోల్డర్

ఆప్షన్ కాంట్రాక్ట్ చెల్లుబాటు అయ్యే చివరి తేదీ వరకు

స్ట్రైక్ ప్రైస్ అనేది అండర్‌లైయింగ్ (కమాడిటీ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్) కొనుగోలు చేయగల లేదా విక్రయించగల ధర.

ప్రీమియం అనేది ధర, ఆప్షన్ కాంట్రాక్ట్ కొనుగోలు చేయడం కొరకు ఆప్షన్ సెల్లర్‌కు ఆప్షన్ బయ్యర్ చెల్లించేది.



కమాడిటీ ఆప్షన్ కాంట్రాక్ట్ అమ్మకమే సెల్/షార్ట్ ఆప్షన్‌లను విక్రయించే వ్యక్తిని ఆప్షన్ రైటర్/సెల్లర్ అని అంటారు.

ఓపెన్ ఇంట్రెస్ట్: ఏదైనాసమయంలో ఓపెన్‌గా లేదా బకాయి (క్లోజ్డ్ లేదా డెలివరీ చేయని) ఆప్షన్‌ల కాంట్రాక్ట్‌ల యొక్క మొత్తం సంఖ్య.

అభ్యాసం: అండర్‌లైయింగ్ యొక్క డెలివరీ/డెలివరీ తీసుకోవడంలో ఆప్షన్ కొనుగోలుదారుడి నిర్ణయం. ఆప్షన్‌ని అమలు చేసే హక్కు కేవలం కొనుగోలుదారుడికి మాత్రమే ఉంటుంది.

అసైన్‌మెంట్: ఆప్షన్ హోల్డర్ ఆప్షన్ అమలు చేసినప్పుడు, ఒక సెల్లర్ అసైన్ చేయబడతాడు, స్ట్రైక్ ధర వద్ద అండర్‌లైయింగ్ కొనుగోలు చేయడం/అమ్మడం కొరకు బాధ్యత కలిగి ఉంటాడు.

ఆప్షన్‌లను ఏవిధంగా వర్గీకరించవచ్చు

హోల్డర్ యొక్క హక్కు ఆధారంగా

కాల్ ఆప్షన్



కాల్ ఆప్షన్ ద్వారా ఆప్షన్ యొక్క కొనుగోలుదారుడు అండర్‌లైయింగ్ గడువు తీరేటప్పుడు లేదా దానికి ముందు ఒక స్థిరమైన ధరకు కొనుగోలు చేసే హక్కు కలిగి ఉంటాడు. (ఉదాహరణకు, ఒక కమాడిటీ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్).

ఉదాహరణ: కాల్ ఆప్షన్ కొనుగోలు–ధరలు పెరగడానికి విరుద్ధంగా హెడ్జ్

- అక్టోబర్ 25నాడు, ఒక జ్యూయలర్ MCX గోల్డ్ కాల్ ఫ్యూచర్‌లపై ఆప్షన్'ను కొనుగోలు చేశారు.
- అండర్‌లైయింగ్: MCX గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్
- ఆప్షన్ గడువు తీరే తేదీ: 28, నవంబర్
- స్ట్రైక్ ప్రైస్: రూ. 30,000
- ఆప్షన్ కాంట్రాక్ట్: ఆప్షన్ గడువు తీరే సమయంలో రూ. 30,000 ధర వద్ద అండర్‌లైయింగ్ MCX గోల్డ్ ఫ్యూచర్‌లను కొనుగోలు చేసేందుకు హక్కు.

ఎప్పుడు ఈ హక్కు అమలు చేయడానికి విలువైనది అవుతుంది?

- ఆప్షన్ గడువు తీరేటప్పుడు అండర్‌లైయింగ్ గోల్డ్ ఫ్యూచర్‌ల ధరలు రూ. 30,000 పైన ఉంటే ఒకవేళ బంగారం ఫ్యూచర్‌ల ధరలు ఆప్షన్ గడువు ముగిసేటప్పుడు
- రూ. 30,000 కంటే తక్కువగా ఉన్నప్పుడు, కాల్ ఆప్షన్ కొనుగోలుదారుడికి అండర్‌లైయింగ్ గోల్డ్ ఫీచర్ కాంట్రాక్ట్‌ని కొనుగోలు చేసే బాధ్యత ఉండదు కనుక, తన యొక్క ఆప్షన్‌ని నిరుపయోగంగా ముగిసేలా చేస్తాడు.

ఆప్షన్‌లను ఏవిధంగా వర్గీకరించవచ్చు

హోల్డర్ యొక్క హక్కు ఆధారంగా

పుట్ ఆప్షన్

పుట్ ఆప్షన్ ద్వారా ఆప్షన్ యొక్క కొనుగోలుదారుడు అండర్‌లైయింగ్ గడువు తీరేటప్పుడు లేదా దానికి ముందు ఒక స్థిరమైన ధరకు విక్రయించే హక్కు కలిగి ఉంటాడు. (ఉదాహరణకు, ఒక కమాడిటీ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్).

ఉదాహరణ: పుట్ ఆప్షన్ కొనుగోలు-ధరలు పడిపోవడానికి విరుద్ధంగా హెడ్జ్

- అక్టోబర్ 25నాడు, ఒక పత్తి రైతు MCXకాటన్ పుట్ ఫ్యూచర్‌లపై ఆప్షన్'ను కొనుగోలు చేశారు.
- అండర్‌లైయింగ్: MCX కాటన్ నవంబర్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్
- ఆప్షన్ గడువు తీరే తేదీ: 21, నవంబర్
- స్ట్రైక్ ప్రైస్: రూ. 20,000
- ఆప్షన్ కాంట్రాక్ట్: ఆప్షన్ గడువు తీరే సమయంలో రూ. 20,000 ధర వద్ద అండర్‌లైయింగ్ MCX కాటన్ ఫ్యూచర్‌లను విక్రయించేందుకు హక్కు ఉంటుంది.



ఎప్పుడు ఈ హక్కు అమలు చేయడానికి విలువైనది అవుతుంది?

- ఒకవేళ అండర్ లైయింగ్ కాటన్ ఫ్యూచర్‌లు రూ. 20,000 కిందకు తగ్గినప్పుడు మాత్రమే.
- ఒకవేళ కాటన్ ఫ్యూచర్‌ల యొక్క ధరలు రూ. 20,000 పైకి పెరిగినప్పుడు, పుట్ ఆప్షన్ కొనగులుదారుడికి అండర్‌లైయింగ్ అమ్మడానికి బాధ్యత ఉండదు మరియు అతడి ఆప్షన్ నిరుపయోగంగా ముగుస్తుంది.

B. ఎక్సర్‌సైజ్ ఆధారంగా

- **అమెరికన్:** అమెరికన్ స్టైల్ ఆప్షన్ కాంట్రాక్ట్‌లో, ఆప్షన్ యొక్క కొనుగోలుదారుడు ఆప్షన్ కాంట్రాక్ట్ కొనుగోలు తేదీ మరియు గడువు తీరే తేదీ మధ్య ఏదైనా సమయంలో అతడి ఆప్షన్ అమలు చేయడం కొరకు ఎంచుకోవచ్చు.

  ది పెట్టుబడిదారుడికి పెద్ద మొత్తంలో సరళత్వం అందిస్తుంది కనుక, ప్రీమియం కొన్నిసార్లు యూరోపియన్ స్టైల్ ఆప్షన్ కంటే ఎక్కువగా ఉంటుంది.

- **యూరోపియన్:** యూరోపియన్ స్టైల్ ఆప్షన్ కాంట్రాక్ట్‌లో, ఆప్షన్ యొక్క కొనుగోలుదారుడు ఆప్షన్ కాంట్రాక్ట్ గడువు తీరే తేదీ నాడు మాత్రమే అతడి ఆప్షన్ అమలు చేయడం కొరకు ఎంచుకోవచ్చు.

  ఇది అమెరికన్ స్టైల్ ఆప్షన్ వలే పెట్టుబడిదారుడికి అంత సరళత్వాన్ని అందించదు.

కమాడిటీ ఫ్యూచర్లపై ఆప్షన్‌లు– ప్రొడక్ట్ డిజైన్ మరియు రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌పై జూన్ 13, 2017నాడు అందించబడ్డ ఖిఉఆఐ సర్క్యులర్ ప్రకారంగా, కమాడిటీ ఆప్షన్‌లు యూరోపియన్ స్టైల్‌లో ప్రారంభించబడతాయి.

పాల్గొనేవారు మరియు ఆప్షన్ మార్కెట్‌లో వారి పే ఆఫ్‌లు

పాల్గొనేవారు	లాభం (అప్‌సైడ్ పొటెన్షియల్)	నష్టం (డౌన్‌సైడ్ పొటెన్షియల్)
కాల్ హోల్డర్ / కొనుగోలుదారుడు	అపరిమితం (స్ట్రైక్ ధరకు పైన ధరలో పెరుగుదల మేరకు)	పరిమితమైనది (ప్రీమియం చెల్లించిన మేరకు)
పుట్ హోల్డర్/ కొనుగోలుదారుడు	వాస్తవికంగా అపరిమితమైనది (అండర్‌లైయింగ్ యొక్క ధర సున్నా అయ్యేంత వరకు)	పరిమితమైనది (ప్రీమియం చెల్లించిన మేరకు)
కాల్ రైటర్/ అమ్మకపుదారుడు	పరిమితమైనది (ప్రీమియం అందుకున్న మేరకు)	అపరిమితైనది (స్ట్రైక్ ధరకు పైన ధరలో పెరుగుదల మేరకు)
పుట్ రైటర్/ అమ్మకపుదారుడు	పరిమితమైనది (ప్రీమియం అందుకున్న మేరకు)	వాస్తవికంగా అపరిమితమైనది (అండర్‌లైయింగ్ యొక్క ధర సున్నా అయ్యేంత వరకు)

ఆప్షన్ హోల్డర్‌కు ఉండే పరిమితి రిస్క్ (ఆప్షన్ ప్రీమియం కోల్పోవడం) అయితే వాస్తవంగా లాభాలు పొందడానికి అపరిమితమైన సంభావ్యత వలే కాకుండా, **ఆప్షన్ రైట్‌కు** పరిమిత లాభాలతో (ఆప్షన్ ప్రీమియం మేరకు) వాస్తవంగా అపరిమితమైన రిస్క్ ఉంటుంది

ఆప్షన్‌లు ఎందుకు ఉపయోగించాలి?

హెడ్జింగ్: ఆప్షన్ ద్వారా దాని యొక్క హోల్డర్‌లు ఎలాంటి బాధ్యతలు లేకుండా అండర్‌లైయింగ్ యొక్క ధరను లాక్ ఇన్' చేసేందుకు అనుమతిస్తుంది, తద్వారా ఊహించని విధంగా ధరల పెరిగే ప్రమాదాన్ని నివారిస్తుంది.

ఇది ఒక బీమా పాలసీ వలే పనిచేస్తుంది మరియు ఒక ప్రీమియం చెల్లించడం ద్వారా ధరల ప్రతికూల చలనానికి విరుద్ధంగా బీమా చేయడానికి ఉపయోగించవచ్చు.

ఆప్షన్ ని కొనడం ద్వారా, అంటే పుట్ ఆప్షన్' కాంట్రాక్టును కొనడం ద్వారా ధరల్లో తగ్గుదలకు విరుద్ధంగా రైతు రక్షణ పొందవచ్చు. ఒక నిర్ధిష్ట ముందస్తుగా నిర్ణయించిన ధర వద్ద తన అవుట్‌పుట్‌ని విక్రయించే హక్కును ఇది అందిస్తుంది. ఆ ధర వద్ద అమ్మడం అతడి హక్కు, అయితే అతడి బాధ్యతకాదు.



ఆప్షన్‌లు ఎందుకు ఉపయోగించాలి?

పెట్టుబడి: అండర్‌లైయింగ్ యొక్క ధరల చలనాన్ని ముందస్తుగా ఊహించడం ద్వారా పెట్టుబడిదారులు ఆప్షన్ ట్రేడ్‌లోనికి ప్రవేశిస్తారు. ఆప్షన్‌లు లీవరేజీకి ఒక వనరును అందిస్తాయి ఎందుకంటే వాస్తవ అండర్ లైయింగ్‌తో పోలిస్తే కొనుగోలు చేయడం చౌక.

ఒక ఆప్షన్ కొనుగోలు చే.ిoయడం కొరకు ఒక్కసారి చెల్లించే అప్‌ఫ్రంట్ ధర, వారి సంభావ్య డౌన్‌సైడ్‌ని ముందస్తుగా లెక్కించడానికి కొనుగోలుదారుడికి సహాయపడుతుంది.



ఫ్యూచర్‌లతో పోలిస్తే ఆప్షన్‌లు ఏవిధంగా వైవిధ్యభరితమైనవి?



ఆప్షన్ ట్రేడింగ్‌లో 'మనీ నెస్' అంటే ఏమిటి?

ఆప్షన్ అమలు చేయడం వల్ల లాభానికి దారితీస్తుందా లేదా అనే విషయాన్ని మనీనెస్ కొనుగోలుదారుడికి తెలియజేస్తుంది.

ఇన్ ద మనీ (ITM): (లాభం)

కాల్ ఆప్షన్ – అండర్‌లైయింగ్ ధర, స్ట్రైక్ ధర కంటే ఎక్కువగా ఉంటుంది.
పుట్ ఆప్షన్ – అండర్‌లైయింగ్ ధర, స్ట్రైక్ ధర కంటే తక్కువగా ఉంటుంది.

అవుట్ ఆఫ్ ద మనీ (OTM): (నష్టం)

కాల్ ఆప్షన్ –అండర్‌లైయింగ్ ధర, స్ట్రైక్ ధర కంటే తక్కువగా ఉంటుంది.

పుట్ ఆప్షన్ –అండర్‌లైయింగ్ ధర, స్ట్రైక్ ధర కంటే ఎక్కువగా ఉంటుంది.

ఎట్ ద మనీ (ATM): (నో ప్రాఫిట్– నో లాస్)

అండర్‌లైయింగ్ ధర స్ట్రైక్ ధరకు సమానంగా ఉంటుంది. SEBI మార్గదర్శకాల ప్రకారంగా,కమాడిటీ ఆప్షన్ సీరిస్‌లో అండర్‌లైయింగ్ యొక్క డైలీ సెటిల్‌మెంట్ ప్రైస్ (—SP)కు దగ్గరగా ఉండే స్ట్రైక్ ధరలు ATM ఆప్షన్ సీరిస్‌కు చెందినవి.

క్లోజ్ టూ ద మనీ (CTM)

ATM ఆప్షన్ సీరిస్‌తోపాటుగా 2 ఆప్షన్ సీరిస్‌తో స్ట్రైక్ ప్రైస్‌లు వెంటనే ATM యొక్క పైన లేదా కింద ఉంటాయి ఇవి 1SEBI మార్గదర్శకాల ప్రకారంగా క్లోజ్ టూ ద మనీ (CTM) ఆప్షన్ సీరిస్.

ఒకవేళ 2 స్ట్రైక్ ధరల మధ్యలో —SP ఉన్నట్లయితే, వెంటనే 2 ఆప్షన్ సీరిస్‌కు స్ట్రైక్ ధరలు —SP పైకి పైన ఉంటాయి మరియు తక్షణ 2 ఆప్షన్ సీరిస్‌కు —SPకి దిగువన స్ట్రైక్ ధరలు ఉంటే అది CTM సీరిస్.

ఆప్షన్‌లు ఏవిధంగా ప్రైస్ చేయబడతాయి?

ఫ్యూచర్‌ల ఆప్షన్‌ల యొక్క ధరలు ఏవిధంగా నిర్ధారించబడతాయి?

అనేక మోడల్స్ ఉపయోగించి ఆప్షన్‌లు ధర చేయబడతాయి. ఫ్యూచర్‌లపై కమాడిటీ ఆప్షన్‌ల యొక్క ప్రైస్‌కు సంబంధించి అత్యంత పాపులర్ మోడల్ బ్లాక్ 76 మోడల్.

బ్లాక్ 75 మోడల్ దీనిని ఇలా పేర్కొంటుంది:

$$Call = e^{-rt}\,[F*N(d1) - K*N(d2)]$$
$$Put = e^{-rt}\,[K*N(-d2) - F*N(-d1)]$$
$$d1 = \frac{\ln\left(\frac{F}{K}\right) + \left(\frac{\sigma^2}{2}\right)t}{\sigma\sqrt{t}} \qquad d2 = d1 - \sigma\sqrt{t}$$

ఇందులో,

F = ఫ్యూచర్‌ల ప్రస్తుత అండర్‌లైయింగ్ ధర

K = ఆప్షన్ యొక్క స్ట్రైక్ ధర

t = ఆప్షన్ యొక్క గడువు ముగిసేంత వరకు కాలం సంవత్సరాల్లో

r = రిస్క్ లేని వడ్డీరేటు

σ = అండర్‌లైయింగ్ ఫ్యూచర్‌ల కాంట్రాక్ట్ యొక్క ఒడుదుడుకులు

N(.)=స్టాండర్డ్ నార్మల్ కమ్యులేటివ్ డిస్ట్రిబ్యూషన్ ఫంక్షన్

ఆప్షన్‌ల ధరల్లో రెండు కాంపోనెంట్‌లు ఉంటాయి:

ఇంట్రిన్సిక్ వాల్యూ:

ఇది ఆప్షన్ ప్రీమియంయొక్క ఇన్ – ద మనీ పోర్షన్. కాల్ ఆప్షన్ కొరకు, ఇది స్ట్రైక్ ప్రైస్‌పైన అండర్‌లైయింగ్ ఫ్యూచర్‌లకు ధరకు అధికం మరియు పుట్ ఆప్షన్ కొరకు ఇది అండర్‌లైయింగ్ ఫ్యూచర్‌ల ధరకు పైన ఉండే స్ట్రైక్ ధరకు అదనం.

టైమ్ వాల్యూ:

ఆప్షన్ ప్రీమియం మరియు ఆప్షన్ యొక్క ఇంట్రిన్సిక్ వాల్యూ మధ్య ఉండే తేడా ఇది.

ఆప్షన్‌ల ధరలపై ప్రభావం చూపించే కారకాలు (బ్లాక్76 మోడల్)

కారకాలు	పెరగడం		తగ్గడం	
	కాల్ ప్రైస్‌లు	పుట్ ప్రైస్‌లు	కాల్ ప్రైస్‌లు	పుట్ ప్రైస్‌లు
అండర్‌లైయింగ్ ప్రైస్	↑	↓	↓	↑
గడువు తీరేంత వరకు సమయం	↑	↑	↓	↓
అస్థిరత్వం:	↑	↑	↓	↓
వడ్డీరేట్లు	↓	↓	↑	↑
స్ట్రైక్ ప్రైస్	↓	↑	↑	↓



అండర్‌లైయింగ్ కమాడిటీ ఫ్యూచర్‌ల ధరలపై ప్రభావం చూపించే కారకాలు

అండర్‌లైయింగ్ యొక్క ధరలు అంటే కమాడిటీ ఫ్యూచర్‌లు అనేక కారకాల ద్వారా ప్రభావితం అవుతాయి. కొన్ని అటువంటి కారకాల్లో ఇవి ఉంటాయి:

- కమాడిటీ యొక్క సీజన్
- సప్లై డిమాండ్ బ్యాలెన్స్
- అంతర్జాతీయ కారకాలు
- పాలసీ జోక్యాలు
- గ్లోబల్ డేటా విడుదలలు, అంటే
  - యు.ఎస్, ఫెడరల్ రిజర్వ్ ద్వారా రేటులో మారకం
  - యుఎస్ జాబ్స్ రిపోర్టులు
  - చైనా అభివృద్ధి గణాంకాలు
  - ఆయిల్ మరియు గ్యాస్ ఇన్వెంటరీ లెవల్స్ మొదలైనవి

గీక్‌లు అంటే ఏమిటి?

గీక్‌లు

గ్రీక్‌లు నాలుగు కారకాలకు సంబంధించిన ఆప్షన్‌ల యొక్క సున్నితత్వాన్ని ప్రాథమికంగా లెక్కిస్తాయి:

1) అండర్‌లైయింగ్ (ఫ్యూచర్స్ కాంట్రాక్ట్) యొక్కధరల్లో మార్పు, దీనిని సాధారణంగా డెల్టా (δ)గా పేర్కొంటారు.
2) కాలవ్యవధిలో మార్పు, దీనిని సాధారణంగా తీటా (θ) గా పేర్కొంటారు.
3) అస్థిరత్వంలో మార్పు, దీనిని సాధారణంగా వెగా(v)గా పేర్కొంటారు.
4) వడ్డీరేటులో మార్పు, దీనిని సాధారణంగా రో(ρ) గా పేర్కొంటారు.

అండర్‌లైయింగ్ యొక్క ధరల్లో మార్పులకు డెల్టా యొక్క సున్నితత్వాన్ని **గామా(γ)**గా పేర్కొంటారు.



కాల్ ఆప్షన్‌లు

సోనాల్ రాబోయే రెండు నెలల్లో బంగారం ధరల్లో ఊర్ధ్వ చలనాన్ని ఆశిస్తున్నది.

సంభావ్యధర పెరుగుదలకు విరుద్ధంగా హెడ్జ్ కొరకు, ఆమె ప్రతి 10 గ్రాములకు 30,000 స్ట్రైక్ ధర వద్ద, మాలతీ నుంచి 10 గ్రాములకు రూ. 150 ప్రీమియం వద్ద ఫ్యూచర్‌లపై 3 నెలల్లో ముగిసే గోల్డ్ కాల్ ఆప్షన్‌ని కొనుగోలు చేసింది.

రెండు సందర్భాలు సాధ్యం అవుతాయి:

1) బంగారం యొక్క ధర రూ. 30,000 కంటే తక్కువగా ఉంది: సోనాల్ తన ఆప్షన్‌ని అమలు చేయదు అందువల్ల ఆమె కేవలం ప్రీమియం రూ. 150 (గ్రాఫ్ యొక్క ఎర్రటి భాగం) మేరకు నష్టాన్ని చవిచూస్తుంది. ఇది మాలతీ పొందే లాభం.

2) బంగారం యొక్క ధర రూ. 30,000 దాటింది: ధరలు రూ. 30,000ల పైకి వెళ్లినప్పుడు సోనాల్‌కు ఇన్ ద మనీ అవుతుంది మరియు ఆమె యొక్క స్థూల లాభం రూ. 30,150 (స్ట్రైక్ ప్రైస్+ ప్రీమియం).

   ఆప్షన్ కొనుగోలుదారుడిగా, ఆమె లాభ సంభావ్యత అపరిమితం (గ్రాఫ్ యొక్క ఆకుపచ్చ బాగం)

మరోవైపు, మాలతీకి నష్టాలు రావడం మొదలవుతుంది; రూ. 30,000 కంటే ఎంత ఎక్కువగా ఉంటే; ఆమె నష్టం అంత ఎక్కువగా ఉంటుంది.

కాల్ ఆప్షన్ కొనుగోలుదారులు – పే ఆఫ్



పుట్ ఆప్షన్‌లు

సంజయ్ వద్ద బంగారు ఆభరణాల స్టాక్ ఉంది మరియు వచ్చే రెండు నెలల్లో ధరలు తగ్గిపోతాయని అతడు భయపడుతున్నాడు. ఈ రిస్క్‌ని మ్యానేజ్ చేయడం కొరకు, అతడు, మనోజ్ దగ్గర నుంచి ప్రతి 10 గ్రాములకు రూ. 29,000 స్ట్రైక్ ప్రైస్ వద్ద, ప్రతి 10 గ్రాములకు రూ. 150 ప్రీమియంపై ఫ్యూచర్‌ల మీద గోల్డ్ పుట్ ఆప్షన్‌ని కొనుగోలు చేశాడు.

రెండు సందర్భాలు సాధ్యం అవుతాయి:

1) బంగారం ధర 29,000 కంటే తగ్గింది. సంజయ్, బంగారం ధర సున్నా అయ్యేంత వరకు పుట్ ఆప్షన్ కొరకు పే ఆఫ్‌లో పెరుగుదలను ఆస్వాదిస్తాడు.

తద్వారా ప్రతి 10 గ్రాములకు అతడు పొందే గరిష్ట లాభం రూ. 28,850 (స్ట్రైక్ ధర, మైనస్ ఆప్షన్ ప్రీమియం)

ఫుట్ ఆప్షన్ కొనుగోలుదారులు– పే ఆఫ్



మరోవైపు, బంగారం ధర సున్నా అయ్యేంత వరకు మనోజ్ యొక్క నష్టాలు పెరుగుతూ ఉంటాయి.

2) బంగారం యొక్క ధర రూ. 29,000 పైకి పెరిగింది. సంజయ్ ఆప్షన్‌ని అమలు చేయడు మరియు అతడి గరిష్ట నష్టం, చెల్లించిన ప్రీమియం మేరకు అంటే రూ. 150 రూపాయల మేరకు ఉంటుంది, ఇది మనోజ్ లాభం.

ఈ రెండు ఉదాహరణల నుంచి, ఆప్షన్ కొనుగోలుదారుడికి అధిక అప్‌సైడ్ మరియు పరిమిత డౌన్‌సైడ్‌కు సంభావ్యత ఉంటుందని స్పష్టంగా అర్థం అవుతోంది. ఆప్షన్ సెల్లర్ విషయానికి వస్తే, అతడు దీనికి వ్యతిరేక పరిస్థితిని ఎదుర్కొంటాడు: అతడికి పరిమిత అప్‌సైడ్ ఉంటే, అండర్‌లైయింగ్ యొక్క ధరలల్లో మార్పుల నుంచి అత్యధిక డౌన్‌సైడ్ సంభావ్యత ఉంటుంది.

(పైన పేర్కొన్న ఉదాహరణల్లో బ్రోకరేజీ, ట్యాక్సులు మొదలైనవి పరిగణనలోకి తీసుకోలేదు.)

కొన్ని ప్రముఖ అంతర్జాతీయ ఎక్స్చేంజీలు



కొన్ని పాపులర్ ఆప్షన్‌లు

స్ట్రాడిల్:

- ఒకే అండర్‌లైయింగ్, స్ట్రైక్ ధర మరియు గడువుపై పుట్ మరియు కాల్ రెండింటిని ఏకకాలంలో కొనుగోలు చేయడం.
- యూజర్ ధరలో స్వింగ్‌ని ఆశిస్తాడు అయితే ఆ స్వింగ్ ఎటువైపు ఉంటుందనే విషయాన్ని ఊహించలేడు.

స్ట్రాంగెల్:

- ఒకే అండర్‌లైయింగ్ మరియు గడువు తేదీ యొక్క అవుట్ ఆఫ్ ద మనీ పుట్ మరియు అవుట్ ఆఫ్ ద మనీకాల్‌ని ఏకకాలంలో కొనుగోలు చేయడం.
- అండర్‌లైయింగ్ ధర ఏదో ఒక దిశలో వేగంగా కదిలినప్పుడు ఇది బాగా పనిచేస్తుంది.

కమాడిటీ ఆప్షన్‌ల ట్రేడింగ్‌తో



ట్రేడింగ్ వ్యూహాలు

బుల్ కాల్ స్ప్రెడ్:

- ఒకే అండర్‌లైయింగ్ మరియు గడువు తీరే నెల యొక్క స్ట్రైక్ ప్రైస్ వద్ద కాల్ ఆప్షన్ కొనుగోలు చేయడం మరియు అధిక స్ట్రైక్ ధర వద్ద కాల్ ఆప్షన్ని ఏకకాలంలో అమ్మడం.
- ఒక్కటి ఒక మాదిరి బులిష్‌గా ఉన్నప్పుడు ఉపయోగించబడుతుంది.

బేర్ పుట్ స్ప్రెడ్:

- ఒకే అండర్‌లైయింగ్ మరియు గడువు తీరే నెల యొక్క స్ట్రైక్ ప్రైస్ వద్ద పుట్ ఆప్షన్ కొనుగోలు చేయడం మరియు తక్కువ స్ట్రైక్ ధర వద్ద పుట్ ఆప్షన్ని ఏకకాలంలో అమ్మడం.
- ఒక్కటి ఒక మాదిరి బేరిష్‌గా ఉన్నప్పుడు ఉపయోగించబడుతుంది.

FLEXIBILITY JUST ENTERED THE MARKET



OPTIONS ARE HERE

MCX
METAL & ENERGY
Trade with Trust

MCX INVESTOR (CLIENT) PROTECTION FUND

ప్రచురించినవారు: డిపార్ట్‌మెంట్ ఆఫ్ రీసెర్చ్, MCX
డిజైన్ చేసిన వారు: గ్రాఫిక్స్ టీమ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్, MCX

Corporate address
Multi Commodity Exchange of India Limited
Exchange Square, Suren Road Chakala, Andheri (East), Mumbai - 400 093, India,
Tel. No. 91-22-6731 8888, CIN: L51909MH2002PLC135594, info@mcxindia.com,
www mcxindia com

Issued in Public Interest by Multi Commodity Exchange Investor (Client) Protection Fund

©MCX 2018. All rights reserved. No part of this document may be reproduced, or transmitted in any form, or by any means - electronic, mechanical, photocopying, recording, scanning, or otherwise - without explicit prior permission of MCX.

Follow us @MCXIndialtd